4వ పాఠం జూలై 18-24

# క్రైస్తవ సంఘములో పాపము

**సబ్బాతు మధ్యాహ్నము** **జూలై 18**

**ఈ వారమునకు చదువ వలసిన వచనములు : 1కొరింథి 5:1-13; 2కొరింథి 2:5-10; 1కొరింథి 6:1-13; 1థెస్స 4:1-8; 1కొరింథి 6:19 -7:9.**

**కంఠతవచనం : "మీ దేహము దేవుని వలన మీకు అనుగ్రహింపబడి, మీలో నున్న పరిశుద్ధాత్మకు ఆలయమైయున్నదని మీరెరుగరా? మీరు మీ సొత్తు కారు. విలువ పెట్టి కొనబడినవారు గనుక మీ దేహముతో దేవుని మహిమపరచుడి" (1కొరింథి 6:19,20).**

మన మెదడులు మెత్తని వస్తువులవంటివి. వాటి యొద్దకు మన జ్ఞానేంద్రియముల ద్వారా ఏమి తీసుకొని వచ్చినను వాటిలో నిలిచియుండును. మెదడులోనికి ఏమేమి సమాచారము చేరునో, వాటన్నిటిని మన స్మృతిలో జ్ఞాపకముండకపోవచ్చును. (ఒకవేళ అన్ని విషయాలు జ్ఞాపకముంచుకొనిన యెడల, స్పష్టముగా ఆలోచించుకొనలేకపోవచ్చును) అయితే ఆ సమాచారమంతయు మెదడులో భద్రపర్చబడి ఉంటాయి. కొంతవరకు మనము ఏమి ఆలోచిస్తామో, స్పృశించుట ద్వారా కలిగే స్పర్శ జ్ఞానము మన మీద కొంత ప్రభావమును చూపిస్తాయి.

అందువలననే మనము క్రైస్తవులమైనప్పటికి మన చుట్టూ ఉన్న చెడు విషయాలకు ప్రభావితమవుచున్నాము. ఆరంభమునుండి క్రైస్తవ సంఘము ఈ సమస్యతో బాధపడుచునే యున్నది. ఉదాహరణకు ఆదివార ఆరాధన ఎక్కడ నుండి వచ్చినది? ఎక్కడ నుండైనా వాయువులో నుండి తెచ్చుకున్నదా? లేదు. ఆవిధముగా సంఘములోనికి అది ప్రవేశించలేదు. అది మన చుట్టూ ఉన్న సంస్కృతి నుండి వచ్చినది.

కొరింథులో ఈ నియమము వెల్లడి పరచబడడమును మనము చూడగలము. ముఠా కక్షలకు వ్యతిరేకముగా విజ్ఞప్తి చేసిన తరువాత (1కొరింథి 1-4) పౌలు ఇపుడు లైంగిక పరమైన అవినీతి, న్యాయపరమైన వ్యాజ్యములు, వ్యభిచారము లేక జారత్వము, వివాహము మరియు ఒంటరి జీవితము వంటి అంశాలకు సంబంధించిన విషయాలవైపు తన దృష్టిని పెట్టెను. (1కొరింథి 5-7) ప్రపంచము యొక్క ప్రమాణములు ఈ అంశములన్నింటిపై ప్రభావము చూపించుట వలన చాలా తీవ్రమైన రీతిలో సమాజములో మార్పులు వచ్చెను, 1కొరింథి 1-4లో పేర్కొనబడిన ముఠాకక్ష్యలు, నైతిక ప్రవర్తన విషయములో దిగజారిపోవుటకు మార్గమును తెరచెనని తరువాత అధ్యయములలో పేర్కొనబడెను. సంఘములో చోటు చేసుకున్న ఈ పాపమును ఏవిధముగా పరిష్కరించెను? అదే విషయమై పౌలు వ్రాసిన అంశాల నుండి మనము ఏ పాఠములను నేర్చుకొనగలము?

- జూలై 25, సబ్బాతు దినమున ఈ వారమునకు ఏర్పాటు చేయబడిన సబ్బాతుబడి పాఠమును అధ్యయనము చేయుటకు సిద్ధపడుడి.

ఆదివారం జూలై 19

# విశ్వాసము మరియు ఆచరణ మధ్య విరోధము

క్రైస్తవ చరిత్ర అంతటను మత ధర్మవేత్తలు, పాదుర్లు మరియు సాధారణ సంఘసభ్యులు నూతన నిబంధనను చాలా లోతుగా అధ్యయనము చేసి సంఘము ఏ రీతిలో కనిపించాలి అనే అంశముపై ఒక నిశ్చయానికి రావడానికి ప్రయత్నించారు. ఉదాహరణకు అపొస్తలుల కార్యములలో పేర్కొనబడిన సంఘాన్ని చూచినపుడు అద్భుతముగా కనిపిస్తుంది. అయితే అంతలోనే ఒక ప్రాముఖ్యమైన అంశమును మరచిపోతాము. ప్రజలకు సమస్యలున్నవి. ఒక సంఘము ఏరీతిగా ఉండకూడదో అనే అంశమునుగూర్చి బైబిలు ఏమి చెప్పుచున్నదో తెలుసుకొనుటకు మనము కూడా నూతన నిబంధనను చదవాలి. దానికి మంచి ఆరంభముగా పౌలు కొరింథీయులకు వ్రాసిన పత్రికలు ఉపయోగపడతాయి.

**1కొరింథి 5:1-13 చదువుడి. ఈ వాక్యాలలో పౌలు ఎట్టి పరిస్థితులను గూర్చి వివరించాడు. ఆ పరిస్థితులు ఎందువలన చాలా ఆందోళనలను కలిగించెను?**

ఒకడు "తన తండ్రి భార్యను ఉంచుకొనెనట" (1కొరింథి 5:1) ఆ మాటల తీరు దేనిని సూచిస్తున్నదంటే ఒక మనుష్యుడు తన సవతి తల్లితో వావి వరసలేని బాంధవ్యమును కలిగియున్నట్లు పౌలు పేర్కొనుచున్నాడు. అక్కడున్న ఆ పరిస్థితిని గూర్చి క్లోయె ఇంటి వారి వలన పౌలుకు తెలిసెను (1కొరింథి 1:11) వావి వరసలు లేని బాంధవ్యము ఒక మహా పాపముగా ఎంచబడెను. విగ్రహారాధికులు కూడా అటువంటి పాపము సహించేవారు కాదు (1కొరింథి 5:1). అట్టి పరిస్థితులలో కూడా ఆదిమ క్రైస్తవ సంఘములో ఆ పాపము సంభవించడమేమిటి? అటువంటి హేయమైన పాపమును క్రైస్తవ సంఘ సభ్యుడు చేయుచున్నాడని తెలుసుకొని పౌలు చాలా కలత చెందెనని 1కొరింథి 5:1,2లో తన మాటల ద్వారా తెలుస్తున్నది.

ఇంకా విచారకరమైన విషయమేమంటే, ఆ చెడు పరిస్థితి మరింత ఎక్కువైనట్లు కనిపిస్తున్నది. అట్టి పాపపు స్థితిని కొరింథీయులు ఎంతో గర్వముతో సహించుచున్నారనే విషయము పౌలును చాలా ఆశ్చర్యానికి గురి చేసెను (1కొరింథి 5:1,2) ఆవిధముగా అవినీతిపరుడైన ఆ మనుష్యుని ప్రవర్తనను సరిచేయుటకు ప్రయత్నించుటయే గాక సంఘములో కనిపించుచున్న విశ్వాసము మరియు ఆచరణలకు మధ్య ఉన్న విరోధమును లేక ఆ రెండింటి మధ్య సామరస్యము లేకపోవుటను సరిదిద్దుటకు పౌలు ప్రయత్నించెను. నిజానికి కొరింథులో ఉన్న క్రైస్తవ సంఘము పాపములో ఉన్న మనుష్యుని యెడల చూపుచున్న ఉదార వైఖరిని మరియు ఆ పరిస్థితి విషయములో అతిశయపడుట, ఉప్పొంగి పోవుటను పౌలు ఖండించెను (1కొరింథి 5:2,6) అట్టి పరిస్థితిని పౌలు భరించలేకపోయెను. ఆ ప్రజలలో ఉన్న పొరపాటు ఏమిటి? సంఘములో బహిరంగముగా పాపము చేయుచున్న వారిని సంఘము సహనము వహించుటకు సరియైన జవాబు వారి యొద్దలేదు. ఒకవేళ పాపములో జీవిస్తున్న సభ్యుడు ధనవంతుడైనందున సంఘము అతని ద్వారా కొంత లాభమును పొందుచున్నదేమో? లేక అన్ని విషయాలు చట్ట సమ్మతమే (1కొరింథి 6:12) అయినందున వారేమి చేయలేకపోవచ్చు. మనకు తెలియదు.

వాస్తవమేమైనా, ధర్మశాస్త్రమును ఉల్లంఘించే వారి యెడల చూచీ చూడనట్లు వారు వదిలేసారు (లేవీ 18:7,8) వారి ఉదార వైఖరి యందు ఎంతగానో గర్వించారు కూడా!

ప్రేమ మరియు అంగీకారము అనే పేరు మీద లేఖనాలు ఖండించుచున్న విషయాలను మనము ఒక క్రైస్తవ సంఘముగా సహించుచున్నామనే ప్రమాదములో ఉన్నామా?

సోమవారం జూలై 20

## కళంకము తెచ్చే విషయాలను పరిష్కరించుట

లైంగికపరమైన విషయాలను గూర్చి చర్యలను తీసుకొనుట ఎల్లప్పుడూ కష్టమైన విషయమే. ఆ విషయములో పౌలుకు కష్టమైనది. అది మనకు కూడా కష్టమే. అట్టి పరిస్థితులలో మనము లేఖనాల యెడల విశ్వాసము కలిగి ప్రేమ మరియు ప్రార్థన పూర్వకముగా వ్యవహరించాలి. పునరుద్ధరణ చేయడమే ఏకైక లక్ష్యమని ఎన్నడూ మరువకూడదు.

**1కొరింథి 5:1-13 చదువుడి. అటువంటి పరిస్థితిని ఏవిధముగా పరిష్కరించాలని పౌలు వారికి చెప్పెను?**

1కొరింథి 5లో లైంగిక చర్యల వలన కళంకము తెచ్చే విషయములో సంఘము క్రమశిక్షణను పాటించవలెనని పౌలు చాలా స్పష్టముగా వ్రాసెను. వారి వివరాలను లెక్క చేయకుండా (1కొరింథి 5:3) పాపము చేసే మనుష్యుని మీలో నుండి వెలివేయవలెనని పౌలు చెప్పుచున్నాడు (1కొరింథి 5:2) అట్టి వానిని సాతానుకు అప్పగించవలెను (1కొరింథి 5:5) "అతనిని వెలివేయుడి" (1కొరింథి 5:13) సంఘ సభ్యులు అటువంటి వానితో సాంగత్యము చేయవలదని (1కొరింథి 5:9,11) భుజించకూడదని చెప్పెను (1కొరింథి 5:11) నవీన మనుష్యులకు చాలా కఠినమనిపించే భాషను పౌలు ఉపయోగించెను. అయితే ఆయన మాటలను చారిత్రాత్మక నేపథ్యములో అర్థము చేసుకొనవలసియున్నది. ఇక్కడ ఇంకో విషయాన్ని గ్రహించాలి. అదేమంటే పౌలు ఒక భయంకరమైన పాపముతో కూడిన జీవనశైలిని దృష్టిలో పెట్టుకొని మాట్లాడెనని జ్ఞాపకముంచుకొనాలి. సర్వ సాధారణముగా తీవ్రమైన పరిస్థితులలో కఠినమైన భాషను ఉపయోగించుట అవసరమైయున్నది. ఈ విషయములో సంక్షిప్త వివరణను ఇచ్చే ముందు మాట తీరు మరియు శైలిని పరిగణలోనికి తీసుకొంటే కొంత సహాయకారిగా ఉంటుంది.

**"మీలో నుండి అతనిని వెలివేయుడి"** (1కొరింథి 5:2; 1కొరింథి 5:13) ఇది సంఘ క్రమశిక్షణకు సంబంధించినది.

**"ఆ మనుష్యుని సాతానుకు అప్పగించుడి"** (1కొరింథి 5:5) ఈ మనుష్యుడు దేవుని సంరక్షణ క్రింద జీవించాలని విధేయత చూపించనందున, అతడు సాతాను చేసే వాటికి అనుకూలముగా ఉంటాడు. ఈ విధమైన భాషాశైలి "తాను తీసుకున్న తీర్మాన ఫలమును అతనినే అనుభవించనియ్యుడి" అని చెప్పినట్లు ఉంటుంది.

**"అతనితో సాంగత్యము చేయకుడి"** (1కొరింథి 5:9,11) **అతనితో భుజింపవద్దు** (1కొరింథి 5:11) లైంగిక అవినీతిపరులతో సాంగత్యము కలిగియుండుట ప్రమాదకరము. అట్టి వారి ప్రభావము వలన వారి జీవిత విధానమును అనుకరించుటవలన అట్టి వారితో సాంగత్యము చేసినవారు కూడా వారి ప్రవర్తనలో మార్పుకు గురయ్యే ప్రమాదమున్నది. పురాతన

కాలములో కలిసి భోజనము చేయుట అంటే వారితో విలువలను కూడా పంచుకొనే పరిస్థితి ఉన్నట్లు భావించేవారు. మన చుట్టూ ఉన్న పరిస్థితుల ప్రభావమునకు గురయ్యే గ్రహణ శక్తి అందరిలోను ఉంటుంది. కాబట్టి ముఖ్యముగా చెడ్డ వారితో సాంగత్యము చేయకూడదు.

**"వాని ఆత్మ రక్షింపబడునట్లు"** (1కొరింథి 5:5) క్రైస్తవ సంఘ క్రమశిక్షణ పునరావాసం కల్పించేదై యున్నది. పాపులను తిరిగి వివేకవంతులను చేయుటయే గురియైయున్నది. వారి జీవనశైలి ఏ పాపపు మార్గములోనికి నడిపించిందో దానిని విడిచి జీవన విధానము మార్చుకొనే ఉద్దేశమే క్రమశిక్షణలో ఉంది. శరీరేచ్ఛలు నశించుటకు తోడ్పడును అని పౌలు ఉద్దేశము (1కొరింథి 5:5) పాపి పశ్చాత్తాపపడుట సాధ్యమైన విషయమని పౌలు ఉద్దేశము (2కొరింథి 2:5–10) తప్పుచేసిన సభ్యుడు సంఘములో చేర్చబడుట క్రమశిక్షణ యొక్క లక్ష్యమై యున్నది.

## మంగళవారం జూలై 21

## క్రైస్తవ సంఘము యొక్క గుర్తింపును సంరక్షించుట

1కొరింథి 6:1–11లో పౌలు తన వాదనను వినిపిస్తూ సంఘములో సభ్యులకు సంబంధించిన విషయాలను క్రైస్తవులు ఏవిధంగా పరిష్కరించవలెనో సూచించెను.

**1కొరింథి 5:3,12,13 మరియు 1కొరింథి 6:1–13 చదువుడి. కొరింథీయులకు మరియు మనకు పౌలు ఏమి బోధించాలని ప్రయత్నిస్తున్నాడు?**

1కొరింథి 6:1లోని గ్రీకు పదము 'ప్రగ్మా'ను కింగ్ జేమ్స్ వాంగ్మూలములో 'మేటర్' అని అనువదించబడెను. 'మేటర్' అనేది ఒక సాధారణ పదము, 'విషయము' అని దాని భావమైయున్నది. ఇక్కడ ఆ పదమును న్యాయసంబంధమైన పదముగా వాడబడెను అని గుర్తుంచుకోండి. (1కొరింథి 6:1–11) నేర పరమైన అనగా నేరగాడు లేక దోషి అనే భావమును ఈ వాక్యములు సూచించుట లేదు. నేర సంబంధమైన విషయాలను గూర్చి రోమా 13:1–5లో పౌలు వ్రాస్తూ వాటి మీద అధికారము పౌర సంబంధ పరిపాలన విభాగమునకు ఉందని ధృవీకరించెను. ద్వితి 22:22–24లో మోషే లైంగిక పరమైన అవినీతి విషయములో ఏమి చేయాలో సూచించిన విధానమును ఉదాహరిస్తూ పౌలు ఒక వ్యాజ్యము విషయములో ఏమి చేయాలో వివరించాడు. దీనిని బట్టి సంఘములో తలెత్తే సమస్యలను పరిశుద్ధ లేఖనాలు ఆధారము చేసుకొని ఏవిధంగా పరిష్కరించాలో పౌలు వివరించాడు.

1కొరింథి 6:1–11లో పేర్కొనబడిన వ్యాజ్యము లైంగికపరమైన అవినీతికి సంబంధించినదై యుండవచ్చునని అనుకొనవచ్చును. (1కొరింథి 5:1; 1కొరింథి 6:12–20) నిజముగా అక్కడ ఏర్పడిన వ్యాజ్యము ఏమటో మనము రూఢిగా చెప్పలేకపోవచ్చును అది ఒక చిన్న పౌర సంబంధమైన విషయమే కావచ్చు, అనగా ఆస్తికి సంబంధించిన తగాదా కావచ్చు లేక లైంగికపరమైన అవినీతి వ్యాజ్యమైనా కావచ్చు.

అంతిమముగా అక్కడ విషయము ఏమైనప్పటికి "ప్రగ్మా" ఏమైనప్పటికి క్రైస్తవ సంఘ సభ్యుల మధ్య వ్యాజ్యము ఏర్పడి, అదొక పౌర సంబంధమైన న్యాయస్థానము వరకు వెళ్ళడము విషయములో పౌలు చాలా విచారించాడు. క్రైస్తవ సహోదరీ సహోదరులుగా వారి మధ్యనే ఆ వ్యాజ్యము పరిష్కరించుకొనలేక "అనీతిమంతుల" ముందుకు (1కొరింథి 6:1) ఆ సమస్యను తీసుకొని వెళ్ళుట శోచనీయమైన విషయము కాదా!

ఇదే సందర్భములో 1కొరింథి 6:1లో పేచీ పడిన వారు తండ్రి మరియు కొరింథి 5:1లోని కుమారుడైయుండవచ్చును. చెప్పలేము. ఏది ఏమైనా పూర్తి విషయాన్ని

తెలుసుకొనుటకు అక్కడ పేర్కొనబడిన విషయాన్ని అర్ధము చేసుకొనుటకు ప్రయత్నించడము మనకు అనవసరము. బయట ప్రజలు ఒక క్రైస్తవ సమాజము వైపు చూస్తున్నపుడు క్రైస్తవ సంఘము యొక్క గుర్తింపు చాలా విలువైనదిగా పౌలు పరిగణించెను. క్రైస్తవులు వారి మురికి దుస్తులను బహిరంగ ప్రదేశములో ఉతుక్కోనవసరం లేదు (1కొరింథీ 6:6) లేక వారు లౌకిక పద్ధతులను ఉపయోగించి క్రైస్తవ అంతరంగిక వ్యవహారములకు తీర్పులను ఆశించకూడదని పౌలు హెచ్చరించాడు. ఆనాటి రోమా ప్రభుత్వ ప్రపంచములో చట్టము ధనికులవైపు లేక రాజకీయ వేత్తలవైపు ఉంటూ వారికి అనుకూలముగా న్యాయస్థానాలు తీర్పులు ఇచ్చెడివి. అట్టి విధానమునకు వ్యతిరేకముగా క్రైస్తవులు లౌకిక విధానమునకు విరుద్ధముగా క్రీస్తును పోలిన ప్రమాణములలో వారి మధ్యనే తీర్పు తీర్చుకొనాలి.

**1కొరింథి 5:10,11లోను 1కొరింథి 6:9,10లోను పౌలు పేర్కొనిన తప్పిదములు మరియు వ్యసనములను గూర్చి ఆలోచించుడి. విగ్రహారాధన, దొంగతనాలు, లోభత్వం బలవంతముగా డబ్బులు వసూలు చేయుట వంటి దోషముతో లైంగిక పాపమును కూడా పౌలు ఎందుకు చేర్చెను?**

బుధవారం జూలై 22

## లైంగిక అవినీతికి వ్యతిరేకముగా విరుగుడు మందు

**1థెస్సలోనిక 4:1-8 చదువుడి. ఈ వాక్యాల ప్రకారము లైంగిక అవినీతికి దూరముగా ఉంటూ పరిశుద్ధ పరచబడుట వలన అనే ఈ రెండింటి మధ్య ఉన్న సంబంధమును గూర్చి ఈ వాక్యములు ఏమి చెప్పుచున్నవి?**

వేరే వారెవరికో పై వాక్యాలను పౌలు వ్రాస్తున్నప్పటికి క్రైస్తవులందరు ఈ ప్రశ్నకు నడిపింపబడుచున్నందున, అందులో ఉన్న సూత్రము అందరికీ వర్తిస్తుంది. కొరింథులో ఏమి సంభవించుచున్నది? ఎందువల్ల ఈ సమస్యలు తలెత్తుచున్నవి.

సువార్త వారిని స్వతంత్రులనుగా చేసినందున కొరింథులో జీవించుచున్న కొందరు ఏ పనియైనను చేయుటకు వారికి అనుమతి ఉన్నదని నమ్ముచుండిరి. జీర్ణ కోశము (అన్నకోశం) ఆహారము కొరకు ఏవిధముగా చేయబడెనో దేహము కూడా కామ వాంఛలు తీర్చుకొనుటకు, కామము కొరకు చేయబడినదని వారు వాదించుచున్నారు (1కొరింథి 6:13) ఈ వాదన క్రైస్తవులకివ్వబడిన స్వాతంత్ర్యమును వక్రీకరించడము తప్పు. అందులో నిజములేదని పౌలు వారి వాదనకు ప్రత్యుత్తరమిచ్చెను. లైంగిక పరమైన విషయాలలో నైతిక నిష్ట మరియు నీతి, న్యాయవర్తన లోపించుట వలన క్రైస్తవ గుర్తింపునకు వైరుధ్యము ఏర్పడుటయే గాక సువార్త ద్వారా మనుష్యునికి అనుగ్రహించబడిన స్వేచ్ఛ దుర్వినియోగమవుతుంది. (రోమా 8:2 ; గలతీ 5:13) మనము పాపము యొక్క నిర్భంధము నుండి స్వేచ్ఛా పరులముగా చేయబడితిమి కాని, పాపము చేయుటకు స్వేచ్ఛ గలవారముగా చేయబడలేదు (రోమా 8:2; రోమా 6:18,22) వాస్తవానికి దేహము జారత్వము కొరకు కాదు గాని ప్రభువు నిమిత్తమే మరియు ప్రభువు దేహము నిమిత్తమే చేయబడెను (1కొరింథి 6:13) మనము క్రీస్తుకు చెందినవారము (1కొరింథి 6:15) మనము ఏమైయున్నామో అది మనము ఏమి చేస్తామో దానిని బలపరుస్తుంది. ఈ రెండు లక్షణాలు ఒకదానితో ఒకటి విడదీయరాని బంధమును కలిగియున్నవి. ఇదే విషయాన్ని 1కొరింథి 6లో మూడు వేర్వేరు విధాలుగా చిత్రీకరించబడినవి.

**మొదటిది** : మనము కడుగబడి పరిశుద్ధ పరచబడిన వారై నీతిమంతులుగా తీర్చబడితిమి (1కొరింథి 6:11) ఎవరైతే యేసునందు కడుగబడి పరిశుద్ధ పరచబడి నీతిమంతులుగా తీర్చబడిరో అట్టి వారు 1కొరింథి 6:9,10లో పేర్కొనబడిన పాపాలు మరియు 1కొరింథి 6:12-20లో లైంగిక అవినీతి విషయములో నిందింపబడితిమో, వీటన్నిటికి ఇక మన జీవితాలలో చోటుండదు.

**రెండవది :** మనము యేసు యొక్క అవయవములైయున్నాము (1కొరింథి 6:15) దాని అర్ధము మనము క్రీస్తుతో కూడా ఐక్యపర్చబడియుండవలెను (1కొరింథి 6:17) అటువంటి ఐక్యతకు లైంగిక పరమైన అవినీతి క్రీస్తుకును మనకు అడ్డుగా వస్తుంది (1కొరింథి 6:13,15) ఏ వ్యక్తియైనా వివాహేతర సంబంధములో లైంగిక పరమైన చర్యలలో పాల్గొనిన యెడల ఆమె లేక అతనితో ఏక శరీరమైపోదురు (1కొరింథి 6:16) అందుచేత అటువంటి స్థితిలోనికి దిగజారిపోకుండా ఆత్మ ద్వారా క్రీస్తుతో ఐక్యపర్చబడిన యెడల క్రైస్తవ నీతి శాస్త్రము లైంగికపరమైన విషయాలను నిర్ణయిస్తుంది.

**మూడవది :** "మన దేహములు పరిశుద్ధాత్మకు ఆలయములు" (1కొరింథి 6:19,20) ఒక పవిత్ర జీవితమును నైతిక నిష్టతో జీవించుటకు పరిశుద్ధాత్మ ద్వారా క్రీస్తుతో సన్నిహిత సంబంధమును కలిగియుండుటవలన సాధ్యమవుతుంది. వేరొక చోట్ల పరిశుద్ధాత్మకు ఆలయముగా ఉండుటకు "కాబట్టి సహోదరులారా, పరిశుద్ధమును దేవునికి అనుకూలమునైన సజీవయాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించుకొనుడని దేవుని వాత్సల్యమును బట్టి మిమ్మును బతిమాలుకొనుచున్నాను. ఇట్టి సేవ మీకు యుక్తమైనది" (రోమా 12:1).

**ఆవిధముగా ప్రవర్తించమని పౌలు హెచ్చరించుచుండెను:** మానవ జాతికి లైంగిక పాపముల వలన కలిగిన వినాశనమును గూర్చి ఆలోచించుడి. క్రైస్తవులకు ఈ సమస్య ఎంత తీవ్రమైనది అనే విషయమును గూర్చి బైబలు ఏమి చెప్పుచున్నది.

## గురువారం జూలై 23

## వివాహము మరియు అవివాహిత స్థితి

మన దేహము పరిశుద్ధాత్మకు ఆలయమైయున్నదనే విషయాన్ని పౌలు ధృవీకరించెను (1కొరంథి 6:19) లైంగికపరమైన అవినీతికి వ్యతిరేకముగా దేహము దేవునికి ఆలయమై యున్నదని గుర్తు చేసెను. పవిత్రముగా జీవించుటకు ఏకైక మార్గము దేహమును దేవునికి ఆలయముగా ఉండే విధముగా కాపాడుకొనవలెను. క్రైస్తవ సంఘము క్రైస్తవ సమాజముగా గుర్తింపబడెను. సమాజము చుట్టూ ఉన్న పరిసరాలకు విభిన్నమైనదిగా గుర్తింపు పొందెను ఆ విధముగా ప్రత్యేకతను సంతరించుకొనుటకు సమాజముతో పరిశుద్ధాత్మ యొక్క సన్నిధి ఉండుటవలన ఆ గుర్తింపు సాధ్యమవుతుంది.

**1కొరింథి 6:19-7:9 చదువుడి. లైంగిక పరమైన అవినీతి (జారత్వము)నకు దూరముగా పారిపోవుట (1కొరింథి 6:18) అనే ఆజ్ఞను ఆచరణలో పెట్టుటకు ఈ వాక్యాలు ఎట్లు సహాయపడును?**

లైంగిక విషయాలను గూర్చి ప్రత్యేక పాఠములను 1కొరింథి 7లో చూడగలము ఈ అధ్యాయమును గూర్చి మాట్లాడినచో దీనిని రెండు భాగములుగా విభజించవచ్చును.

1) వివాహము విషయములో చేయబడిన సూచనలు (1కొరింథి 7:1-24)

2) అవివాహిత స్థితిలో జీవించుట (1కొరింథి 7:25-40) 1కొరింథి 7 మనకు అర్ధమయ్యే విధముగా లైంగికత్వము యొక్క ప్రాముఖ్యత, అవసరమునుగూర్చి వివరిస్తుంది.

అయితే 1కొరింథి 7ను చదివినప్పుడు కొన్ని ప్రత్యేక ప్రశ్నలకు పౌలు జవాబు యిస్తున్నట్లు మరియు కొరింథులో సంఘ సభ్యులకు సంబంధించినవిగా ఉన్నవి. లేనియెడల వివాహమును గురించి పౌలుకు చాలా తేలిక భావముందనే అభిప్రాయము ఏర్పడవచ్చు. అయితే నిజానికి పౌలు యొక్క ఉద్దేశము అటువంటిది కాదు. (1తిమోతి 4:1-3; 1తిమోతి 5:14; హెబ్రి 13:4 చూడుడి).

"లైంగికపరమైన అవినీతి నుండి దూరముగా పారిపోండి" అనే ఈ ఆజ్ఞ 1కొరింథి 6:18లో ఉన్నది. ఆలాగుననే ప్రభువుతో కలుసుకొనువాడు ఆయనలో ఏకాత్మయైయున్నాడు (1కొరింథి 6:17). మరియు ఆత్మకు ఆలయమైయున్నారు. (1కొరింథి 6:19) ఈ విధముగా క్రీస్తుతోను, పరిశుద్ధాత్మతోను కలిసి జీవించే అవకాశముండగా, లైంగికపరమైన అవినీతికి దూరముగా పారిపోవలసిన పరిస్థితి ఎందుకు ఏర్పడుతుంది? అట్టి అవసరముండదు.

దేవుడే స్త్రీ, పురుషుల మధ్య లైంగిక విధానమును సృష్టించెను. దేవుడే సృజించిన లైంగిక విధానమును కేవలం వివాహములోనే ఆనందంగా అనుభవించవలెనని ఆయన సంకల్పము. ఇరువురి మధ్య జరిగిన వివాహములో లైంగికముగా కూడుకొనుట హక్కుగా ఏర్పడును. అట్టి ప్రామాణాధికారమును మాత్రమే బైబిలు అనుమతించింది.

"లైంగిక పరమైన అవినీతి నుండి పారిపోవుడి" అని చెప్పినపుడు బహుశ పౌలు మనసులో యోసేపు యొక్క వృత్తాంతము గుర్తుకు వచ్చియుంటుంది (ఆది 39:6-18) పోతీఫరు యొక్క భార్యలో ఉన్న కామ కోరికను బయలుపరిచినపుడు యోసేపు ఆ గృహము నుండి పారిపోయెను అని బైబిలు చెప్పుచున్నది (ఆది 39:18). ఇదే విషయాన్ని 4సార్లు ఆది 39:6-18లో పేర్కొనబడెను. బైబిలు ప్రత్యేకంగా వివరించకపోయినను, యోసేపు కేవలం వివాహములోనే లైంగికముగా ఐక్యము కావలెనని వేచియుంటాడని అర్ధమగుచున్నది. (ఆది 41:45) యోసేపు పరిశుద్ధాత్మతో నింపబడిన మనుష్యుడు (ఆది 41:38) దేవుని దృష్టిలో ఏది న్యాయమో దాని చేయుటకు సిద్దపడెను.

**క్రైస్తవ సంఘముగా ఎట్లు ఈ లోక సంస్కృతిలో ఏర్పడిన అసాధారణ లైంగిక వాంఛ నుండి ఏవిధంగా కాపాడుకొనగలము?**

## శుక్రవారం జూలై 24

# అదనపు అధ్యయనము

ఎలెన్ జి వైట్, "అపొస్తలుల కార్యములలోని ఒక హెచ్చరిక మరియు అభ్యర్ధన" పుటలు 298-308 చదువుడి.

ఆసక్తికరమైన విషయమేమిటంటే 1కొరింథి 5:10,11లో పేర్కొనిన చెడు అలవాట్లు చిట్టా మరియు 1కొరింథి 6:9,10లో పేర్కొనిన విగ్రహారాధన త్రాగుబోతుతనము మొదలగునవన్నియు లైంగిక అవినీతితో పాటు చేర్చబడినవి. 1కొరింథి 10:7 (నిర్గమ 32:1-6తో పోల్చి చూడుడి)లో పౌలు కొన్ని విషయాలను జ్ఞప్తికి తెచ్చుకొని ఈ

సమాచారమును మనకు అందించెను. దాని ప్రకారము విగ్రహారాధన ఉత్సవములు, ఎక్కువగా తినుట త్రాగుట జరుగుటయేకాకుండా లైంగిక పరమైన అవినీతికి ద్వారములు తెరవబడతాయి. (1కొరింథి 10:8) ఎలెన్ జి వైట్ ఈవిధముగా చెప్పెను.

"పరిశుద్ధపరచబడుటకు సంబంధించిన దీవెనలను స్వార్ధపూరితమైన మరియు అదుపు తప్పి మితిమీరి తినిన పరిస్థితులలో ఆనందించడము అసాధ్యమైన విషయము. మానవ శరీర ధర్మప్రకారము అట్టి విపరీత ధోరణికి గురికాకుండా ఉండగలిగే శక్తి ఉన్నప్పటికి తరచుగా విపరీత ధోరణిలో తినుట త్రాగుట వంటి విందులలో పాల్గొనుట వలన దేహములోని భాగాలు బలహీనమగును. అదుపు తప్పిన ఆకలిని తీర్చుకునే విధానము వలన క్రైస్తవులు శారీరకముగాను మానసికముగాను, నీతిపరముగాను బలహీనమైపోవుటకు మార్గములు తెరువబడతాయి" పరిశుద్దపరచబడిన జీవితము, పుటలు 25,26

స్వార్ధమును పూర్తిగా విడిచి పెట్టినపుడు, ప్రతి అబద్ద దేవతను హృదయములో నుండి బయటకు నెట్టి వేయబడినపుడు ఆవిధముగా ఏర్పడిన ఖాళీలో క్రీస్తు యొక్క ఆత్మ ప్రవేశించును. అట్టి వారికున్న విశ్వాసము ప్రేమ ద్వారా పనిచేయును మరియు ప్రతివిధమైన కల్మషము నుండి ఆత్మీయముగా చెడిన స్థితినుండి వారి ఆత్మ శుద్దీకరించబడును. ప్రేమతో పనిచేయుదురు. –ఎలెన్ జి వైట్ గృహ సువార్త సేవకుడు నవంబరు 1889.

స్వచ్ఛమైన పరలోకపు ప్రమాణములకు హెచ్చించుటకు దేవుడు మనలను వెదకుచున్నాడు. ఆ లక్ష్యమును నెరవేర్చు నిమిత్తము దేవుని ఆత్మ నిరంతరమును మనతో పనిచేస్తూనే ఉంటాడు. మన స్వాభావిక గుణములు దేవుని యొక్క పరిశుద్ధాత్మతో పనిచేయనిచో వారిలో నైతిక మరణము యొక్క విత్తనములుంటాయి. –ఎలెన్ జి వైట్, చేతి వ్రాతలు 12,1888.

## చర్చించుకొనుటకు ప్రశ్నలు

1. కొరింథులో అనేకమంది విశ్వాసులు సాంస్కృతిక మెప్పు కోసం వారికున్న కోరికలను వ్యక్తపరచే వారు. క్రైస్తవ గుర్తింపునకు అది ఎందువలన ప్రమాదకరమైనది? అదే పొరపాటును మనము చేయకుండా ఉండుటకు ఏమి చేయగలము?
2. "మీ దేహము దేవునికి ఆలయమని మీకు తెలియదా?" అని అలంకార ప్రశ్నను పౌలు వేసాడు (1కొరింథి 6:19; 1కొరింథి 5–6లో) ఏడు ప్రశ్నలపరంపర మీకు తెలియదా? (1కొరింథి 5:6; 1కొరింథి 6:2,3,9,15,16,19) వీటన్నింటికి అవును మీకు తెలుసు అని ఒత్తిడితో కూడిన జవాబును కనుగొనగలము. సంఘమును గూర్చి పౌలు యొక్క భావమును గూర్చి ఈ ప్రశ్నలు ఏవిధంగా సహాయపడును?
3. వివాహమును ఏర్పాటు చేసినవాడు దేవుడు. ఆది 1:27, 28; ఆది 2:18–24 వివాహము గౌరవప్రదమైనది (హెబ్రీ 13:4) పురాతన కాలమునకు చెందినది అని అనుకొనుచున్న ఈ దినములలో దేవుని యొద్ద నుండి వచ్చు ఒక బహుమానమని ఏదెను నుండి మనము లోకమునకు ఏవిధముగా చూపించగలము?

❋✶❋